విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 21, నవంబరు 2024 | 8 పేజీలు



8లో

తిరుమలలో 'అన్నప్రసాదం' విరాళానికి కియోస్క్ మిషన్లు

విద్యార్థుల ఆకలి కేకలు తీర్చాలి

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్సెమెంట్‌ను విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా

విశాలాంధ్ర-పుంగనూరు: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పుంగనూరు పట్టణంలో ఎంఆర్ఓకి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా మాట్లాడుతూ 2017-18లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతూ ఉన్నది 2019 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తొలగించారు. ఎన్నికల సందర్భంలో ఎన్డీఏ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం లేక విద్యార్థినీ విద్యార్థులు బయట నూనె పదార్థాలకు పరుగులు తీస్తూ నూనె పదార్థాలు తిని అనారోగ్యాలకు పాల్పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పౌరులుగా ఉన్న విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం లేక బయట తినాల్సినటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది. ప్రభుత్వ జూనియర్

2లో

హోంగార్డుల సేవలు అభినందనీయం

- క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి
- సమిష్టి విధులతో ప్రజలకు మెరుగైన సేవలదించండి
- రీజనల్ హోంగార్డ్స్ కమాండెంట్ యం.మహేష్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో బుధవారం జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు సూచనలతో కర్నూలు రీజనల్ హోంగార్డ్స్ కమాండెంట్ యం.మహేష్ కుమార్ హోంగార్డుల పరేడ్‌ను తిలకించి అనంతరం దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ హోంగార్డుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని, ఇప్పుడున్న మీ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు అభినందనీయమని, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి పేరు తీసుకురావాలని, హోంగార్డుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు. కుటుంబాల గురించి ఆలోచించాలన్నారు. ఇన్సూరెన్స్ (బీమా) చేసుకోవాలన్నారు. సంవత్సరానికి ఒకసారి మెడికల్ చెకప్ చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. హోంగార్డుల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరచుకోవాలని పలు మెళకువలు సూచించారు. డ్రిల్, కవాతు, ప్రముఖుల బందోబస్తు, ట్రాఫిక్ తదితర విధులు మరింత సమర్థవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్ధేశం చేశారు. హోంగార్డ్స్ సంక్షేమంలో భాగంగా పలు చర్యలను జిల్లా ఎస్పీ సూచనలతో తీసుకుంటున్నామని కమాండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ చిరంజీవి, ఏఆర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.పోతల రాజు, సబ్ డివిజన్ హోంగార్డ్స్ ఇన్‌చార్జిలు ప్రేమానంద, శేఖర్, డీఎస్పీ రైటర్ అనంతరావు మరియు ఆర్.ఐ రైటర్ సతీష్ మరియు హోంగార్డ్స్ పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు డిమాండ్

8లో

ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యత ప్రమాణాలు పాటించండి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా స్థాయి ఆసుపత్రుల నాణ్యత ప్రమాణాలపై జిల్లా కలెక్టర్ డిఎం అండ్ హెచ్ఓ ప్రభావతీ దేవితో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి ఆసుపత్రులలో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. దీనితో పాటు ఆస్పత్రులలో సరైన ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ, వసతులు కల్పించుటలో ఆసుపత్రులకు కావలసిన సదుపాయాల కల్పనకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఆస్పత్రిలో నిరుపయోగమైన బయో మెడికల్ వ్యర్థాలను తొలగించేందుకు సరైన విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆసుపత్రి లో అనుకోని సందర్భాలలో ప్రమాదాలు ఏర్పడితే వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నివారణకు అవసరమైన భద్రతా ప్రమాణాలు సరి చూసుకోవాలన్నారు. డయాగ్నస్టిక్ సేవలు, ల్యాబోరేటరి సేవలు, శస్త్ర చికిత్స సదుపాయాలు, కాన్పు సేవలకు అవసరమైన సదుపాయాలు, పేషెంట్ కు కావలసిన నాణ్యత ప్రమాణాలు కావలసిన వనరుల పై సమీక్షించారు. జిల్లా స్థాయి డివిజన్ స్థాయి ఆసుపత్రుల నిర్వహణకు అవసరమైన బడ్జెట్ వివరాలు సమీక్షించి, లోపాలను సరిచూసుకుని ప్రణాళిక ద్వారా వైద్య సేవలు అందించాలని తెలిపారు. వీటితో పాటు జాతీయ ఆసుపత్రుల నాణ్యత ప్రమాణాల సంబంధించి కాయ కల్ప కార్యక్రమాల అమలు పైన సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా జిల్లా స్థాయి క్వాలిటీ అధికారి .నిరంజన్ రెడ్డి, జిల్లా క్వాలిటి మేనేజర్ దివ్య నాణ్యతా ప్రమాణాలపై నివేదక అందజేశారు. ఈ కార్యక్రమములో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శెట్టిపల్లి భూ సమస్యలకు పరిష్కారం చూపండి

జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి: శెట్టిపల్లి భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్‌తో కలిసి శెట్టిపల్లి భూ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శెట్టిపల్లి భూ సమస్యలకు పరిష్కారం చూపుతూ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. శెట్టిపల్లి లబ్ధిదారులకు ఎంత మందికి భూములు కేటాయించాలని దానిపై ఇవ్వాలనే లేఔట్ మ్యాప్ తయారు చేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కావున శెట్టిపల్లి ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, తిరుపతి ఆర్‌డిఓ రామ్మోహన్, జిల్లా సర్వే అధికారి అరుణ్ కుమార్, తాసిల్దార్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

గూడూరు పట్టణ సీఐ శేఖర్ బాబు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలో పోలీసు, పురపాలక శాఖ అధికారులు, సిబ్బంది కలిసి ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. స్థానిక రైల్వే స్టేషన్ నుండి పాతబస్టాండు, ఆసుపత్రి రోడ్డు, ఐసిఎస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో వారు ర్యాలీగా వెళ్ళి ట్రాఫిక్ కు అడ్డుగా ఉన్న వాహనాలు గుర్తించి చోదకులను హెచ్చరించి అవగాహన కలిగించారు. రహదారులపై వ్యాపారాలు చేసే వారిని గుర్తించి బండ్లు వంటివి వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా ఉండేలా చూడాలన్నారు. పలు దుకాణాల వద్దకు వెళ్ళి యజమానులకు వారు సూచనలిచ్చారు. అనంతరం సీఐ శేఖర్ బాబు మాట్లాడుతూ.. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉన్నందున అవగాహన కార్యక్రమం చేపట్టామన్నారు. ఎవరైనా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, పోలీసులు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరయ్యకాలనీలో దొంగల బెడద

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఎంపేడు పంచాయతీ ఈశ్వరయ్య కాలనీలో ఇటీవల కాలంలో దొంగల బెడద ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. ఈ కాలనీలో నివాసం ఉంటున్న మాజీ నక్సలైటు శంకర్ రెడ్డి ఇంట్లో ఎవరో గత నెల 4వ తేదీ చోరీకి ప్రయత్నించారు. వారు లేని సమయంలో తలుపు తాళాలు పగుల గొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ఆ తరువాత బీరువా తాళాలు పగుల గొట్టారు. అయితే దొంగలకు బీరువాలో ఏమీ దొరకలేదు. ఇంట్లో వస్తువులు ఏమీ చోరీ కాక పోవడంతో శంకర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. ఇదిలా ఉండగా శంకర్ రెడ్డి ఇటీవల తన స్వగ్రామమైన వడమాలపేట మండలం అమ్మగుంటకు వెళ్ళి మూడు రోజుల కిందట ఈశ్వరయ్యకాలనీకి వచ్చాడు. వీరి కుటుంబం ఇంట్లో లేని సమయంలో దొంగలు మళ్లీ చోరీకి విఫలయత్నం చేశారు. దీంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. పోలీసులు స్పందించి ఈశ్వరయ్య కాలనీలో దొంగల బెడద లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

అన్ని ఇంద్రియాలలో ప్రధానమైనది కన్ను

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: సర్వేంద్రియం నయనం ప్రధానం, అనగా అన్ని ఇంద్రియాలలో కంటే కంటి చూపు ప్రధానమైనదని వెంకటేష్ ఆర్ఎంపి డాక్టర్ అన్నారు. తిరుపతిలోని అమెరికన్ లేజర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం మండలంలోని గంగిరెడ్డిపల్లి స్వయం సహాయక మహిళా భవనంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో దూరపు చూపు, దగ్గర చూపు, చెత్వారం, మసక, శుక్లాం వంటి పలు కంటికి సంబంధించిన వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. మందులు ఉచితంగా అందించారు.కంటి అద్దాలు అవసరమైన వారికి 800 రూపాయలకే ఇవ్వనున్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్లు చేసుకోవాల్సిన వారికి ఆరోగ్యశ్రీ పథకం ఉచితంగా చేయనున్నామన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారు ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ కార్డులను తీసుకురావాలని సూచించారు. వైద్య శిబిరంలో గంగిరెడ్డిపల్లి కమ్మ కండ్రిగ, ఎస్టీ కాలనీ,గెరికిచేను పల్లి,గొల్లపల్లి మిట్టూరు తదిర గమాల నుంచి 300 పైగా వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరాన్ని కె.కేశవ, జె.రాజేషుల ఆధ్వర్యంలో నిర్వహింపబడింది.

చిత్తూరు ఆసుపత్రికి ఆధునిక అంబులెన్సులు ఇవ్వండి

ముఖ్యమంత్రికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వినతి

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆధునిక సౌకర్యాలతో కూడిన అంబులెన్సులను కేటాయించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విన్నవించారు. జిల్లాలో అత్యంత కీలకమైన చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం పాత అంబులెన్స్ ఉందని. ఆధునిక సౌకర్యాలతో కూడిన, ఎమర్జెన్సీ సేవలు సైతం అందించగలిగే అంబులెన్సులను కేటాయించాలని కోరారు. ప్రధానంగా అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్, వెంటిలేటర్ సౌకర్యం కలిగిన కార్డియాక్, బేసిక్ లైఫ్ సపోర్ట్ కలిగిన జీపీఎస్ అంబులెన్సులకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. జాతీయ రహదారిపై ఉన్న గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేయాలని కోరారు. ఎమ్మెల్యే వినతులపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. చిత్తూరు ఆసుపత్రికి అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్, వెంటిలేటర్ సౌకర్యం కలిగిన కార్డియాక్, బేసిక్ లైఫ్ సపోర్ట్ కలిగిన జీపీఎస్ అంబులెన్సుల కోసం నిధులు కేటాయించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్ గ్రేడ్ చేయడం కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అందిన ప్రతిపాదనలు పెండింగ్లో ఉందని, ఈ విషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

బంగారు నగలు, కారు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర-చిత్తూరు: అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి బంగారు నగలు ఒక కారు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోల్ తెలిపారు. ఇటీవల జిల్లాలోని ఐరాల పూతలపట్టు ప్రాంతాల్లో దొంగతనాలు చైన్ స్నాచింగ్ కేసులు నమోదు కావడంతో ఈ కేసులను ఛేదించడానికి ప్రత్యేక బృందాలుఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో బెంగళూరు తిరుపతి హైవే లోని జగమర్ల క్రాస్ వద్ద ఈ అంతర్జా దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇందులో ముఠా నాయకుడైన కర్ణాటక రాష్ట్రానికి చెందిన శివకుమార్‌తో పాటు అతని అనుచరులైన కర్ణాటక రాష్ట్రానికి చెందిన సయ్యద్ రహమాన్, అబ్బు అలియాస్ పరుశురాం, కుమార్, చంద్రశేఖర్ లనుఅరెస్ట్ చేసినట్లు వివరించారు. ఇందులో ముఠా నాయకుడైన శివకుమార్ పై ఆంధ్ర తమిళనాడు కర్ణాటకలో సుమారు 40 కేసులు నమోదైనట్లు తెలిపారు. ప్రధానంగా ఈ ముఠా ముందుగా ద్విచక్ర వాహనాలను దొంగిలించి వాటి ద్వారా చైన్ స్నాచింగ్ లు, దోపిడీలకు పాల్పడే వాళ్ళని తెలిపారు. ఇందులో పరుశురాంను ఇటీవల కర్ణాటక బళ్లాపూర్ పోలీస్ స్టేషన్ జీవన్ నైన్ హోమ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ ముఠా లోనే అందరూ పైన పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లు వివరించారు. వీరి వద్ద నుంచి 53 గ్రాముల ముందర ఆభరణాలు ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు చెప్పారు. ఈ ముఠాను పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

విద్యార్థుల ఆకలి కేకలు తీర్చాలి

(మొదటి పేజీ తరువాయి) కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లితండ్రులు చాలా వరకు కూలీనాలి పనులు చేసుకుంటూ వలసలకు వెళ్తున్న వారు చాలామంది ఉన్నారు. అందువలన ఉదయం కళాశాలకు వస్తే మధ్యాహ్నం కళాశాలలో భోజనం తింటూ సాయంత్రం వరకు కళాశాలలోనే విద్యను అభ్యసించేవారు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం రద్దు అవడంతో విద్యార్థినీ విద్యార్థులు మధ్యాహ్నం తినడానికి ఇంటికి వెళ్లి తిరిగి రావడానికి ముగ్గు చూపడం లేదు. దానివల్ల జూనియర్ కళాశాలలో చాలా మంది విద్యార్థులు డ్రాపౌట్స్ సంఖ్య పెరిగింది, చాలామంది విద్యార్థులు విద్యను మానేసి పనులకు వెళ్తున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. విద్యార్థుల ఇబ్బందులను కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీని తక్షణమే అమలు చేసి విద్యార్థుల ఆకలి కేకలు తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం పైన ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా కోశాధికారి మన్సూర్, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, నియోజకవర్గ కార్యదర్శి సోము, గణేష్, సుహేల్, దావూద్, చరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన డిపిఓ

విశాలాంధ్ర-చౌడేపల్లి: స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారిని పార్వతి బుధవారం సందర్శించారు. పంచాయతీ సచివాలయాల కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం తాగునీటి సరఫరా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించారు. 90 రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేసుకుని ఇంటి పన్నులు వసూలు చేయాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరాపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శుల విధులు బాధ్యతలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి సోమల ఎంపీడీవోలు లీలా మాధవి నారాయణ ఈవోఆర్డీలు కృష్ణవేణి లక్ష్మీదేవి మండలంలోని పంచాయతీ సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై మెరుపు దాడులు

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తమ సిబ్బంది రామారావు, రుషికేశ్ రెడ్డి, బాబుతో కలిసి జరిపిన దాడులలో రాసిన పల్లి గ్రామం అటవీ ప్రాంతంలో బుధవారం సాయంత్రం చేసిన మెరుపుదాడుల్లో 800 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసినట్లు గుడిపాల ఎస్సై రామ్మోహన్ తెలిపారు, నాటు సారా, కర్ణాటక మద్యం, గంజాయి తదితర అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు ఈ మెరుపు దాడులు కొనసాగిస్తున్నామని గుడిపాల ఎస్సై రామ్మోహన్ వెల్లడించారు. పదేపదే హెచ్చరిస్తున్నా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నటువంటి వారిపై చట్టపరంగా కేసు నమోదు చేసి అవసరమైతే పీడీయాక్ట్ నమోదు చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కావున ప్రజల అప్రమత్తమై ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలను మా దృష్టికి తీసుకొచ్చిన వాటిని గోప్యంగా వ్యవహరిస్తామని అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులకు బహుమతులు..

విశాలాంధ్ర-వి.కోట: గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం నాటితో ఘనంగా ముగిశాయి. మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయం లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈసందర్భంగా బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు యన్. నాగమణి మాట్లాడుతూ పిల్లలు పాఠ్య పుస్తకాలతో పాటు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని పిల్లలకు సూచించారు. మంచి పుస్తకాలు మంచి స్నేహితులు, పోటీ పరీక్షలకు సంబంధించిన అనేక పుస్తకాలు గ్రంథాలయంలో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, డా. చిట్టిబాబు, సి. సంధ్యారాణి, యస్ గీత, రేష్మా, గ్రంథాలయ సిబ్బంది మొహమ్మద్ వాహబ్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంచార జాతులకు బిసి డిఎన్‌టి సర్టిఫికెట్ ఇవ్వాలి

విశాలాంధ్ర-వెంకటగిరి: బిసి జాబితా నందలి సంచార కులాల వారికి కేంద్ర ప్రభుత్వం సంచార జాతుల ఆర్థిక అభివృద్ధికి బోర్డును ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు వెలగపూడి సచివాలయం అమరావతి నందు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్ వారు ఆఫీసు నందు అందుబాటులో లేని కారణంగా మంగళగిరి నందు గల తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ వద్ద మాజీ శాసనమండలి స్పీకర్ షరీఫ్‌కు అందజేసి మా సంచార కులాల సమస్యలు సంబంధిత వారికి తెలియజేసి పరిష్కరించవలసినదిగా విన్నవించారు. కేంద్ర ప్రభుత్వం సంచార జాతుల ఆర్థిక అభివృద్ధికి బోర్డును ఏర్పాటు చేసి ఈ బోర్డు ద్వారా "సీడ ద్వారా విద్య, ఆరోగ్య, ఇన్సూరెన్స్, హౌసింగ్ మరియు స్కిల్ డెవలప్మెంట్ పలు అంశాలపై ప్రత్యేక పథకాలుగా డిఎన్టి సర్టిఫికెట్ పొందుపరిచి ఆన్లైన్ లింకు ద్వారా నమోదు చేసుకుని ఈ పథకాలు పొందు విధముగా పథకాలు ప్రవేశపెట్టి ఉన్నారు. డిఎన్టి సర్టిఫికెట్ నిమిత్తం కేంద్ర సామాజిక న్యాయశాఖ ఉత్తర్వులు గత జూన్ నెల నందు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ వారికి సర్టిఫికెట్ సంచార కులాల వారికి ఇవ్వవలసినదిగా ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల కుల గణన సర్వే ద్వారా సంచార జాతుల వర్గాలకు చెందిన వారి వృత్తి వివరాలు నమోదు చేసుకుని ఉన్నారు. ఆ సర్వే ఆధారముగా బీసీ జాబితా నందలి సంచార కులాల వారికి ఇవ్వవలసినదిగా మరియు సీడ్ సంక్షేమ పథకాలు రాష్ట్రమునందు అమలు పరచాలని, పలు సమస్యలను వినతి పత్రం ద్వారా తెలియజేశారు.

అంగన్వాడి సరుకుల్లో నాణ్యత లోపిస్తే
తిప్పి పంపండి
జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ అధికారిణి ఎస్.జయలక్ష్మి

విశాలాంధ్ర-సత్యవేడు: అంగన్వాడి కేంద్రాలకు పంపిణీ అవుతున్న సరుకుల్లో నాణ్యత లోపిస్తే తిప్పి పంపాలని జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ అధికారిని జయలక్ష్మి కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి అధ్యక్షతన జరిగిన అంగన్వాడీ కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ అధికారిని జయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు అన్లోడ్ చేసేటప్పుడు వాటి నాణ్యతను చూడాల్సిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందన్నారు. ప్రధానంగా కోడిగుడ్లు, కందిపప్పు, వంటనూనె తదితర సరుకులకు సంబంధించి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దు అన్నారు. అంగన్వాడి పిల్లలందరికీ ఆధార్ కార్డు నమోదును తప్పనిసరిగా చేయించాలన్నారు. అలాగే మహిళలు గర్భం దాల్చిన మొదలు ప్రసవం అయ్యేవరకు వారి సంరక్షణ బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలు తీసుకోవాలన్నారు. గర్భంగా ఉన్న సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు.దీంతోపాటు ప్రతి నెల గర్భవతులను వైద్యుల వద్దకు తీసుకెళ్లి గర్భస్థ శిశువు పెరుగుదలకు సంబంధించి అన్ని పరీక్షలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత కూడా స్థానికంగా ఉన్న అంగనవాడి కార్యకర్తలపై ఉందన్నారు. వయస్సు 18 సంవత్సరాల లోపు ఆడబిడ్డలకు వారి తల్లిదండ్రులు వివాహం జరపడానికి పూనుకుంటే వెంటనే సచివాలయం మహిళా సంరక్షరాలకు తెలియజేసి అరికట్టాలన్నారు.అవసరమైతే కాల్ సెంటర్కు ఫోన్ చేసి పోలీసుల సహకారంతో బాల్య వివాహాలను నిలుపుదల చేయాలన్నారు. వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆర్గనైజర్ అమరావతి మాట్లాడుతూ టాటా ట్రస్ట్ సహకారంతో తమ ట్రస్టు అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన బాలింతలకు గర్భవతులకు న్యూట్రిషన్పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం సత్యవేడు మండలంలో ఎంపిక చేసిన 28 అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోషణ సఖి సిబ్బంది ద్వారా పోషక ఆహార ప్రాధాన్యతను వివరిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి అంగన్వాడి సూపర్వైజర్లు శిల్ప, జ్యోతి యమున, భజావతి, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సైనికుల ద్విచక్ర వాహన ప్రదర్శన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతిలో బుధవారం సైనికులు ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. కేరళ, తమిళనాడు, ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూప్ గ్రూప్ కమాండెంట్ ఆదేశాల మేరకు 244 రైజింగ్ డే, కార్గిల్ విజయ్ దివాస్ సిల్వర్ జూబ్లీని పురస్కరించుకుని ఈ ప్రదర్శన చేశారు. సుబేదార్ వై. రమేష్, హవల్దార్ అశోక్, నాయక్ అశోక్ మరో 13 మంది సైనికులు ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో సైనికులు, మాజీ సైనికులు, ఎన్ సీసీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి మాజీ సైనికులు పులి శ్రీకాంత్, కిషోర్ కుమార్, యోగానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు గ్రంథాలయ వారోత్స వాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పుత్తూరు ఎంఈఓ తిరుమలరాజు ఆయన చేతుల మీదుగా వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమము పుత్తూరు గ్రంథాలయ అధికారి మీనా కుమారి సిబ్బంది సులోచన నందు హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు ప్రభాకర్ నాయుడు గ్రంథాలయాధికారి మీనా కుమారి సిబ్బంది సులోచన, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని డీఈవో కెవి ఎన్ కుమార్ అన్నారు. బుధవారం రామచంద్రాపురం మండలంలోని మెడ్జ్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఉపాధ్యాయులకు స్కూల్ లీడర్షిప్ పై అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా తిరుపతి, నెల్లూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన 200 మంది ఉపాధ్యాయులకు 6రోజుల పాటు రెసిడెన్షియల్ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. గత ఏడాది తొలి విడత 21వ శతాబ్దపు నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వగా ఈ ఏడాది సమ్మిళిత విద్య, వాతావరణ మార్పులు, స్కూల్ లీడర్షిప్, అకౌంట్స్ మేనేజ్మెంట్ వంటి అంశాలపై శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలు చేయాలని చెప్పారు. ఉపాధ్యాయులు నాయకత్వ లక్షణాలను పాటిస్తూ విద్యార్థుల్లో పెంపొందింపచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శివ శంకరయ్య,ఏఏఎంఓ మధు, చంద్రగిరి ఎంఈఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులు కాపాడుకుందాం
- ప్రగతి డైరెక్టరు కేవీ రమణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాలల హక్కులు కాపాడుకుందామని ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణం తెలుగుగంగ కాలనీలో గల గిరిజన బాలికల గురుకులంలో బుధవారం ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు కేవీ రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 14వ తేదీ నుంచి వారం రోజుల పాటు ప్రగతి ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా బాలల హక్కులు గురించి వారికి వివరిస్తున్నట్లు రమణ తెలిపారు. భారత రాజ్యాంగం బాలలకు కేటాయించిన హక్కులు... ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ద్వారా ఎలాంటి హక్కులు ప్రాప్తించాయో ఆయన వివరించారు. ఇటీవల కాలంలో పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు... బాల్యవివాహాల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి కో-ఆర్డినేటర్ ప్రభాకర్, రేణిగుంట కో- ఆర్డినేటర్ జయలక్ష్మి, ప్రిన్సిపాల్ దామోదర్ నాయుడు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు హరిత, మంజుల, యానాది సంఘం నాయకుడు చందమామల కోటయ్య, ప్రగతి సంస్థ సిబ్బంది రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామచంద్ర ఉత్సవ మూర్తికి అంగుళీ సంధాన సంప్రోక్షణం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల ఆలయంలో బుధవారం ఉదయం శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే 2021 సంవత్సరంలో శ్రీరాముల వారి విగ్రహానికి సంబంధించిన ఎడమచేయి మధ్య వేలి భాగంలో చిన్నపాటి భిన్నం ఏర్పడినట్లు గుర్తించారు. అప్పట్లో ఈ వేలుకు బంగారు కవచాన్ని తొడిగి ఏర్పడిన భిన్నాన్ని సవరించమైనది. సాధారణంగా ఇటువంటి చిన్నపాటి భిన్నాలు ఉత్సవమూర్తులకు ఏర్పడినప్పుడు 12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే మహా సంప్రోక్షణ కార్యక్రమంలో సవరించడం పరిపాటి. అయితే మహా సంప్రోక్షణ కార్యక్రమం 2018లో టీటీడీ నిర్వహించింది. తదుపరి మహా సంప్రోక్షణ కార్యక్రమం 2030లో జరగనుంది. అందుకు ఐదు సంవత్సరాలకు పైగా సమయం ఉన్న కారణంగా జీయర్ స్వాములు, ఆగమ సలహాదారులు, అర్చకులతో కూడిన కమిటీ ఇటీవల బ్రహ్మోత్సవ సమయంలో ప్రస్తుత అధికారుల దృష్టికి తీసుకురాగా, సదరు సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు కోరారు. ఈ కమిటీ నిర్ణయించిన మేరకు చిన్నపాటి భిన్నాలను ఆగమోక్తంగా సవరించేందుకు మంగళ, బుధవారాల్లో శ్రీరాములవారి ఎడమ చేయి అంగుళీ సంధాన సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రస్తుత టీటీడీ యాజమాన్యం కూడా అంగీకరించింది. ఈ కార్యక్రమం ద్వారా ఉత్సవ విగ్రహాలకు ఎటువంటి దోషం ఉండదని కూడా కమిటీ తెలిపింది. కాగా సంపంగి ప్రాకారంలో జరిగిన ఈ క్రతువుల్లో భాగంగా ముందుగా మంగళవారం రాత్రి వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం కళాపకర్షణ, బింబ వాస్తు, మహాశాంతి తిరుమంజనం, శయనాధివాసం పూజలు నిర్వహించారు.అనంతరం బుధవారం ఉదయం ప్రత్యేక హోమం నిర్వహించి పూర్ణాహుతి, కళావాహన కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ మూర్తి లో ఉన్న చిన్నపాటి భిన్నాన్ని శాస్త్రోక్తంగా సవరించడమైనది.తిరుమల జీయర్ స్వామీజీల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య తిరుమల ప్రధాన అర్చకులు వేణు గోపాల దీక్షితులు, కృష్ణ శేషాచల దీక్షితులు, గోవిందరాజ దీక్షితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.కాగా పునర్వసు నక్షత్రం సందర్భంగా బుధవారం సాయంత్రం సహస్ర దీపాలంకార సేవలో సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి భక్తులను అనుగ్రహిస్తారు.

ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను

సన్మానించిన కాపునాడు సంక్షేమ సంఘం నాయకులు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గం కాపునాడు సంక్షేమ సంఘం నాయకులు శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను సన్మానించడం తమ పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. కలం ద్వారా అన్ని వర్గాలు ప్రజలకు మంచి జరగాలని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు వచ్చే భక్తులకు మీ ద్వారా అనేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపునాడు సంక్షేమ సంఘం శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షులు గరికపాటి చంద్రశేఖర్, కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, టౌన్ ప్రెసిడెంట్ పగడాల ప్రతాప్, ఏర్పేడు మండల నాయకుడు మెగా వరుణ్, దాము, ఏర్పేడు ప్రధాన కార్యదర్శి లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ కంట ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి : పూర్ణిమ దేవి

విశాలాంధ్ర – పాకాల : డిసెంబర్ నెల 14వ తేదీ న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులందరూ వినియోగించుకుని సమస్యలను పరిష్కరించు కోవాలని పాకాల జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి పూర్ణిమా దేవి తెలిపారు. పాకాల జూనియర్ సివిల్ కోర్టు లో బుధవారం జడ్జి పి.పూర్ణిమ దేవి జాతీయ లోక్అదాలత్ గురించి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్ డిసెంబర్ 14వ తేదీన జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సివిల్ , క్రిమినల్, బ్యాంక్ కు సంబంధించిన కేసులను రాజీమార్గంలో పరిష్కారం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. దీనిపై కక్షి దారుల కు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పాకాల సి.ఐ మద్దయ్యాచారి,కల్లూరు సిఐ సూర్యనారాయణ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, చంద్రగిరి, పులిచర్ల ఎక్సైజ్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

టార్పాలిన్ పట్టలు పంపిణీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేశారు. స్థానిక ఐకెపి భవనంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థచే తీసుకురాబడిన టార్ బాలిన్ పంటలను ఏపిఎం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. వరి పోతదశలో ఉన్న సమయంలో రైతులు ఈ టార్పాలిన్ పట్టలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు రైతులు పాల్గొన్నారు.

ముందస్తు కుట్రతోనే తమ స్థలాన్ని యశోదమ్మ ఖాళీ చేయనంటోంది

సిపిఐ నేతల ఆవేదన

విశాలాంధ్ర –తిరుపతి: గాంధీ పురం, సర్వేనెంబర్ 15లో గౌరవంగా తమ స్థలంను ఖాళీచేయమంటే తమ పై దాడికి సైతం దిగుతూ.మహిళ అనే ముసుగులో బ్లాక్ మెయిల్ కు ప్రయత్నిస్తున్నదని ..యశోద పై పోలీస్ అధికారులు , న్యాయస్థానాలు జోక్యం చేసుకొని యశోద చేస్తున్న కుట్రకు సంబంధించి తమ వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి.తమకు న్యాయం చేస్తూ బ్లాక్ మెయిలర్ యశోద కుటుంబం పై చర్యలు చర్యలు తీసుకుని.తమకు న్యాయంగా రావలసిన తమ స్థలాన్ని ప్రభుత్వం మాకు అప్పజెప్పాలని తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియా ముందు రాజేశ్వరరావుతో కలిసి సిపిఐ నేత చిన్నం పెంచులయ్య మీడియాతో వివరించారు. గత సీనియర్ సిపిఐ దిగ్గజాలకు వారసులుగా స్వర్గస్తులైన చంద్రరాజేశ్వరరావు పేరును డి. రాజేశ్వరరావుకు ఇతని తమ్ముడు పుచ్చలపల్లి సుందరయ్య పేరును సుందరయ్యగా నామకరణం గత దశాబ్దాలకాలం క్రితం పెట్టుకోవడం జరిగిందని వివరించారు. అటువంటి కమ్యూనిస్టు ఆదర్శాలు కలిగిన. ఈ కుటుంబం పై యశోద దాడులకు పాల్పడుతూ.భయాందోళనకు గురిచేస్తూ రోడ్డుకి ఈడుస్తున్నదని దయచేసి యశోద కుటుంబం పై వెంటనే చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు రాజేశ్వరరావుతో కలిసి కమ్యూనిస్టు స్థానిక సిపిఐ నేత చిన్నం పెంచలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాలుగా యశోద ఈ స్థలం పై కన్ను వేసి , పాగా వేసిందని ఆరోపించారు. ఈమె అన్నిటికి తెగించి పోలీస్ స్టేషన్, ఎస్పీ ఆఫీసులలో మాపై ఫిర్యాదులు చేస్తూ తమపై కేసు పెట్టాలని చూస్తున్నదని కన్నీటి పర్యంతమయ్యారు. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలను కబ్జా ముసుగులో చుట్టాలుగా మార్చుకొని రాజేశ్వరరావు భార్య గవర్నమెంట్ రిటైర్డ్ ఉద్యోగితో సహసంసారంను అనారోగ్యం పాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ బరితెగించిన కుటుంబం నుండి తమకు రక్షణ కల్పించాలని.మా దగ్గర ఉన్న వీడియో , ఫోటోలలోఉన్న సత్యాలను గ్రహించి యశోదపై చర్యలు తీసుకోవాలని మీడియాకు స్మార్ట్ సెల్‌లో ఉన్న సాక్షాలు, నిజాలను ప్రదర్శించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణవనం మండల కేంద్రంలోని నందు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పుత్తూరు డివైఈవో ప్రభాకర్ రాజు ఆయన చేతుల మీదుగా వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు ప్రభాకర్ నాయుడు, గ్రంథాలయాధికారి యం.జీవన్, తిరుమలేశు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా జట్టుకు శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు జిల్లా జట్టుకు ఎంపికైన అండర్ 17 బాలికల రగ్బీ క్రీడాకారులను ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం శిక్షణ శిబిరాన్ని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు ప్రారంభించారు. పాఠశాల మైదానంలో 20, 21, 22 మూడు రోజులు పాటు శిక్షణ నిర్వహిస్తారు. అనంతరం కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడా పోటీల్లో పాల్గొనడానికి ఇక్కడ ప్రతిభ కనబరిచిన బాలికలను ఎంపిక చేసి, 23, 24, 25, 26 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ శిక్షణ శిబిరంలో మండల విద్యాశాఖ అధికారి కె రవీంద్రనాథ్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధనంజయ, స్కూల్ చైర్మన్ వైస్ చైర్మన్ లు, క్రీడ ఫిజికల్ డైరెక్టర్ కిషోర్, మస్తాన్, కుమార్, బాలికలకు శిక్షణ అందిస్తున్నారు.

అడిషనల్ ఈవో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : టీటీడీ అడిషనల్ ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి బుధవారం సాయంత్రం తిరుమలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంబీ రోడ్డులోని అన్నపూర్ణ హోటల్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం దుకాణాల లైసెన్సులను స్వయంగా తనిఖీ చేశారు. ఒక టీ దుకాణంలో టీ సేవించి ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో మీడియాతో మాట్లాడుతూ అన్నపూర్ణ హోటల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పరిశీలించడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ అధికారుల నివేదిక ఆధారంగా భవనంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఒకే లైసెన్సుతో రెండు మూడు ప్రాంతాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, లైసెన్సులను డిజిటలైజేషన్ చేసి దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తిరుమలలో అనధికారికంగా వ్యాపా రాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, ఎలక్ట్రికల్ డిఇ ఎన్.చంద్ర శేఖర్, వీజీవో సురేంద్ర, రెవెన్యూ ఏఈఓ నారాయణ చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేనలో చేరికలు

విశాలాంధ్ర– పుంగనూరు: నియోజకవర్గ జనసేన నాయకులు ఎన్ వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పలు పార్టీలకు చెందిన 1500 మంది నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీలో చేరడానికి సిద్ధం కావడంతో మండలంలో గల చదల గ్రామం లోని వేణుగోపాల్ రెడ్డి నివాసం వద్ద పార్టీలో చేరికల కార్యక్రమాన్ని బుధవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ పాల్గొని పార్టీలో చేరడానికి వచ్చిన 1500 మంది ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలకు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ నియోజకవర్గ సమన్వయకర్త చిన్న రాయల్ మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి శివకుమార్ రెడ్డి నారాయణరెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు నరేష్ రాయల్ జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్ హరి నాయక్ బాలాజీ నాయక్ బొట్టు శ్రీనివాసులు జి ఎన్ బాబు జనార్దన్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు కార్యాలయాన్ని బుధవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు అరుణ్ కుమార్ జైన్ ప్రారంభించారు. అక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్దానిక రైల్వే స్టేషన్ కు వచ్చిన ఆయనకు రైల్వే అధికారులు ఘన స్వాగతం పలికారు. రైల్వే స్టేషన్‌లో ఉన్న బుకింగ్ కౌంటర్‌ను జీ.ఎం పరిశీలించారు. బుకింగ్ కౌంటర్ కు సంబంధించిన వివరాలను చీఫ్ కమర్షియల్ సూపర్ వైజర్ ఆరేటి వెంకటేశ్వర్లు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ కు వివరించారు. అనంతరం స్టేషన్ ను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఆవరణలో మొక్కలు నాటారు. ప్లాట్ ఫారాలు పరిశుభ్రంగా ఉండేలా స్దానిక అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని సూచించారు. అనంతరం రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ నూతన కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ప్రయాణికులకు మెరుగైన వసతులు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఐజి అరోమా సింగ్ ఠాగూర్, డిఆర్ఎం నారేంద్ర పాటేల్, అధికారులు మధుసూదన్ రావు, చీఫ్ కమర్షియల్ సూపర్ వైజర్ ఆరేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపాదనలు పంపితే

అంగన్వాడి సమావేశపు హాల్ నిర్మిస్తాం

విశాలాంధ్ర-సత్యవేడు: అంగన్వాడి సమావేశపు హాలు నిర్మాణానికి తగిన ప్రతిపాదనలు పంపాలని జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ అధికారిని ఎస్ జయలక్ష్మి ఐసిడిఎస్ అధికారిని దేవకుమారిని ఆదేశించారు. గురువారం ఆమె సత్యవేడు ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్త్రీశిశు సంక్షేమశాఖ అధికారిని జయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం నెలసరి అంగన్వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించడానికి వసతి లేదన్నారు. దీనిపై ఇంజనీరింగ్ ప్రతిపాదనలు పంపిస్తే జడ్పీ నుంచి నిధులను మంజూరు చేయిస్తానన్నారు. అలాగే ప్రాజెక్టు పరిధిలో అద్దెలో నడుస్తున్న 42 అంగన్వాడి కేంద్రాలకు స్థలం కొరత లేదన్నారు. అయితే భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాల్సి ఉందన్నారు. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న అంగన్వాడి భవనాలను ఇంజనీరింగ్ అధికారుల సూచనలతో కూల్చి వేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు పౌర సరఫరాల శాఖ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం కొలతల్లో తేడా ఉన్నట్టు అంగన్వాడి కార్యకర్తల నుంచి ఫిర్యాదులు ఉందన్నారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. నాడు నేడు పథకంలో ప్రారంభమై ప్రస్తుతం పెండింగ్లో పడ్డ అంగన్వాడీ భవనాల మరమత్తు పనులకు నిధులు మంజూరు అయితే పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశానికి ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి, జ్యోతి, యమున తదితరులు ఉన్నారు.

తెలుగు గంగ కాలువ

కట్ట ఆక్రమణను పరిశీలించిన ఏఈ

విశాలాంధ్ర - చిట్టమూరు : చిట్టమూరు మండలం యాకసిరి పాట్టమిట్ట ప్రాంతంలో తెలుగు గంగ కాలువ కట్టను ఆక్రమించుకుని సొంత పొలానికి కంచె వేశారని స్థానికులు తెలుగు గంగ డిఈకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ శాఖ ఇన్చార్జి ఏఈ పూర్ణచంద్రరావు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈతో స్థానికులు పలువురు తమ గోడును వెళ్లగక్కారు. గంగ కాలువ ఉన్న ప్రాంతంలో సామాన్య, పేద, మధ్య తరగతి రైతాంగానికి చెందిన 200 ఎకరాలకు పైగా భూములు ఉన్నాయని తమ పొలాలకు నీళు పెట్టను వెళ్లేందుకు వీలు లేకుండా గంగ కాలువ కట్టను ఆక్రమించి కంచె (ఫెన్సింగ్) వేయడంతో సాగు చేపట్టిన ప్రతిసారీ నష్టపోతున్నామని వాపోయారు. తాను ఓ పార్టీ అధి నాయకుడునని, జిల్లాస్థాయి అధికారులే నాకు భయపడతారని, నాతో పెట్టుకుంటే కోర్టు కెక్కాల్సి వస్తుందని ప్రతి ఒక్కరిని బెదిరించడం ఆనవాయితీగా ఈ నాయకుడి దినచర్యగా, పరిపాటిగా మారిందని స్థానికులు పలువురు ఆరోపించారు. రైతులకు భరోసా ఇచ్చిన ఏఈ తెలుగు గంగ కాలువ కట్ట ఆక్రమణకు గురైందన్న వాస్తవాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలిపిన ఆయన స్థానిక తహసిల్దార్, ఎస్ఐలకు ఫిర్యాదు చేయనున్నట్లు కూడా రైతులకు చెప్పినట్లు తెలిపారు. వారంలోపు ఆక్రమణలను తొలగించాలని లేనిపక్షంలో డిఈ ఆదేశాల మేరకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కూడా రైతులకు హామీ ఇచ్చారన్నారు. ఈ ప్రాంత పేదలు, రైతాంగం పట్ల ఉన్నతాధికారుల స్పందించి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రీకాళహస్తిలో దయనీయ స్థితిలో ఆసుపత్రులు, వసతిగృహాలు

శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, వసతి గృహాలు చాలా దయనీయ పరిస్థితిలో ఉన్నాయని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ దృష్టికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో శ్రీకాళహస్తిలో నెలకొన్న సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిలో శ్రీకాళహస్తిలోని ఆసుపత్రులు, వసతిగృహాలు చాలా దయనీయ పరిస్థితిలో ఉన్నాయని, గడచిన ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. 2014-2019 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే, మంత్రి అయిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తిని అభివృద్ధి పేరిట ముందుకు తీసుకెళ్లారని, పేద ప్రజల కొరకు శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి నందు డయాలసిస్ సెంటర్ పెట్టడం జరిగిందని చెప్పారు. తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కక్షకట్టి దీనిని మూసివేశారని, ప్రస్తుతం ఆక్సిజన్ సిలిండర్ లేని పరిస్థితి ఉందన్నారు. ఈ ఆసుపత్రిలో పేదవాడు చికిత్స పొంది దురదృష్టవశాత్తు మరణిస్తే బంధువులు ఆ పేదవాడి శవం తీసుకోవాలన్నా రూ.5 వేలు 10 వేలు కట్టి తీసుకోవలసిన పరిస్థితి గత వైసిపి ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. అలాగే శ్రీకాళహస్తిలోని ఎస్సి, ఎస్టి, బిసి వసతి గృహాలు చాలా దయనీయ పరిస్థితిలో ఉన్నాయని తెలిపారు. ఇటీవల ఈ వసతి గృహాలను తనిఖీలు చేపట్టినప్పుడు ఎటువంటి మౌలిక వసతులు లేక ఈ పేద విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వసతి గృహాల్లో 8 నుంచి 12 సంవత్సరాల వయస్సు పిల్లలు ఎక్కువగా ఉన్నారని, వీరికి సరైన మరుగుదొడ్లు లేవని, హాస్టల్‌లో 236 మంది ఒక హాస్టల్ ఉంటే 10 బాత్‌రూమ్‌లు కూడా లేని పరిస్థితి అని చెప్పారు. పేద విద్యార్థులు ఉండే వసతి గృహాలు నిరుపయోగంగా ఉన్నాయని, అలాగే వసతి గృహాల చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడం, సరైన వసతులు లేక గడిచిన 5 సంవత్సరాలలో నానా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. శ్రీకాళహస్తిలోని ఆసుపత్రులలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, వసతులు కల్పించాలని శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కోరారు.

మిథున్ రెడ్డిని కలసిన కిలివేటి

విశాలాంధ్ర-నాయుడుపేట రూరల్ : పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైస్సార్సీపీ విస్తుత స్థాయి సమావేశం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెదిరెడ్డి మిధునరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొనగా సమావేశం నెల్లూరు పట్టణంలో బుధవారం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అధికార పార్టీ ఆవలంబిస్తున్న తీరును దృష్టిలో పెట్టుకొని పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాలని వారు తెలిపారు అధికార పార్టీ వైస్సార్సీపీ కార్యకర్తలపై, వైస్సార్సీపీ సోషల్ మీడియా ప్రతినిధులపై పెట్టె కేసులకు భయపడకుండా ఉండాలని అలాగే పార్టీని ప్రజ్జలోకి తీసుకొని పోయి రాభోవు ఎన్నికల్లో గెలుపుకోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు. అనంతరం సూళ్లూరుపేట మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఎంపీ మిథున్ రెడ్డిని శాలువ కప్పి అభినందిచ్చారు. ఈ ఆదాల ప్రభాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విక్రమ్ రెడ్డి, మెరిగా మురళీధర్, అరుణమ్మ, కామిరెడ్డి సత్యనా రాయణ రెడ్డి, దసరదారామి రెడ్డి, వైసీపీ కార్యకర్తలు ఉన్నారు.

నిలువెల్లా అల్లుకున్న నిర్లక్ష్యం

విశాలాంధ్ర- కార్వేటి నగరం : ఆ గ్రామంలో విద్యుత్ స్తంభానికి పిచ్చి తీగలు అల్లుకున్నాయి. స్థానికులు ఎవరైనా అటువైపుగా వెళితే ప్రమాదం పొంచి ఉంది అని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ సంఘటన చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ కార్వేటినగరం మండలం సిడి కండిగా గ్రామంలో నెలకొని ఉంది. ప్రస్తుత కురుస్తున్న వర్షాలకు ఆ విద్యుత్ స్తంభానికి తీగలు అల్లుకొని ఉన్న పట్టించుకోలేని ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిలుపుటద్ధంగా నిలుస్తుంది. సంబంధిత అధికారులు ఇంకనైనా స్పందించి ఆ తీగలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పిఈఎస్ నర్సింగ్ కళాశాలలో

బిఎస్సి నర్సింగ్ తరగతుల ప్రారంభం

విశాలాంధ్ర - కుప్పం : 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 20వ బ్యాచ్ బిఎస్సి నర్సింగ్ విద్యార్థులకు పిఈఎస్ నర్సింగ్ కళాశాల, కుప్పంలో తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా డా. హెచ్.ఆర్. కృష్ణ రావు, డీన్ మరియు ప్రిన్సిపల్, డా. వై.జె. విశ్వేశ్వర రెడ్డి, సలహాదారు, పి ఈ ఎస్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. అభిరామి, వైస్ ప్రిన్సిపల్, కె. డేనియల్ అరుణ్ కుమార్, పాల్గొన్నారు. డా. ఎం. అభిరామి ఆహ్వాన ప్రసంగాన్ని అందించి విద్యార్థులకు నర్సింగ్ విద్య యొక్క బలమైన పునాదిని నిర్మించుకోవాలని, జాలి, క్రమశిక్షణ మరియు అంకితభావం వంటి విలువలను అలవర్చుకోవాలని ప్రోత్సహించారు. పిఈఎస్ నర్సింగ్ కళాశాల అందించే అత్యాధునిక సౌకర్యాలు మరియు నిబద్ధతగల అధ్యాపకులను గురించి వివరించారు. డా. వై.జె. విశ్వేశ్వర రెడ్డి విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం అందించారు. నర్సింగ్ వృత్తి యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఆధునిక ఆరోగ్య సంరక్షణలో నర్సుల పాత్రను ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. విద్యార్థులు నిరంతర విద్యకు ప్రాధాన్యతనిస్తూ, వేగంగా మారుతున్న వైద్య రంగంలో అనుకూలతను కలిగి ఉండాలన్నారు. రోగుల మీద కేంద్రీకృతమైన సేవను అందించడంతో పాటు వృత్తి నైతిక విలువలను పాటించాలని సూచించారు. డా. హెచ్.ఆర్. కృష్ణ రావు మాట్లాడుతూ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను పి ఈ ఎస్ కుటుంబంలో సాదరంగా ఆహ్వానిస్తున్నానని. వైద్య రంగంలో విజయవంతమయ్యేంతవరకు పట్టుదల మరియు అంకితభావం అవసరమని వివరించారు. తన అనుభవాలను పంచుకుంటూ, విద్యార్థులకు ప్రేరణ ఇచ్చి, ఉన్నతమైన లక్ష్యాలను సాధించడంలో ధైర్యాన్ని కలిగించారు. తల్లిదండ్రులకు పి ఈ ఎస్ లో మీ పిల్లల హొలీస్టిక్ డెవలెప్మెంట్ కోసం అన్ని విధాలుగా సహకారం అందించబడుతుందని ధైర్యం చెప్పారు. కె. డేనియల్ అరుణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్, పి ఈ ఎస్ నర్సింగ్ కళాశాల, కృతజ్ఞతా ప్రసంగాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, కొత్తగా చేరిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బోదకాలు గుర్తించేందుకు పరీక్షలు

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటినగరం నందు బోదకాలు వ్యాధిని గుర్తించుటకు రాత్రిపూట రక్త పూతలు సేకరణ కార్యక్రమం పుత్తూరు మలేరియా సబ్ యూనిట్ అధికారి జి మోహన్ బాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామంలో శివాలయం వీధి, బీసీ కాలనీ, ముస్లిం కాలనీ లలో ఆరోగ్య వైద్య సిబ్బంది 524 మందికి రక్త పూతలు సేకరించారు. ఈ సందర్భంగా బోదకాలు వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణం లోని గమళ్ల పాలెం ప్రాంతంలో ఉన్న ఓం శ్రీ సాయిరాం వృద్ధాశ్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పది అన్నారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సారించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సతీమణి మహేశ్వరి, ఉష ఆశ్రమ నిర్వహకురాలు కళ్యాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రామలింగేశ్వరస్వామి ఆలయంలో

ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీమరగదాంబిక రామలింగేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా సిద్ధం చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాటులను పూర్తి చేశారు.ఆలయ ప్రాంగణంలో నవంబర్ 21వ తేదీన గురువారం ఉదయం10 గంటల నుంచి 11 గంటల మధ్యలో సుముహూర్తన గర్భగుడి రామలింగేశ్వరస్వామికి ఎదురుగా ధ్వజస్తంభాన్ని శాస్త్రోప్తంగా రుత్వికులు ప్రతిష్ట చేయనున్నారు. ఇందుకు సంబంధించి నూతన ధ్వజస్తంభం నిర్మాణానికి అవసరమైన నిధులు కోసం గ్రామంలోని శివ భక్తులందరు నెల రోజులుగా మండలంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి విరాళాలను సేకరించారు. ఈ నేపథ్యంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ క్రమంలో ధ్వజస్తంభ మహోత్సవ ఉత్సవాలను కన్నులపండుగ జరగనుంది.ఇందులో భాగంగా గురువారం ఉదయం 8.00 గంటకు మంగళ వాయిద్యాలు మధ్య మహిళా భక్తులు పెద్ద ఎత్తున గ్రామపొంగల్లుతో శివాలయం చేరుకుంటారు.అలాగే ధ్వజస్తంభ ప్రతిష్టత మహోత్సవానికి తరలి వచ్చే భక్తులందరికీ ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం అన్నదానం చేస్తున్నారు.ఆలయంలో జరుగుతున్న ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

అర్హులైన పేదలకు ఇంటి పట్టా మంజూరం చేయాలి

విశాలాంధ్ర -పుత్తూరు : పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో అద్దె బాడుగ ఇంట్లో ఉంటున్న లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి ఎన్టీఆర్ కాలనీ కోనేటిపాలెంలో ఉంటున్న లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పుత్తూరు ఆర్ ఐకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, పుత్తూరు పార్టీ పట్టణ కార్యదర్శి డి మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వాల మారుతున్న పేదవారి బతుకులు మాత్రం మారలేదని సొంత ఇంటి కల నెరవేరలేదని తెలిపారు వ ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు కోటం ప్రవృత అధికారులకు వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి అదే విధంగా హామీ ఇచ్చారు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంలో జరిగే

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుత్తూరు : స్థానిక ఎస్ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 49వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు డి మహేష్ మాట్లాడుతు సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలను పరిష్కరం చేయాలనీ ఎదవిధంగా పెలోషిప్పు ఇవ్వాలని, రాష్ట్రనికి కేటాయించిన ఐఐటీ, ఐజర్, ఐఐఐటి,విద్యాసంస్థల ను కేటాయించిన కొన్ని చోట్ల కేంద్ర విద్యాసంస్థల పునాధులకి పరిమితం అయిందని వెంటనే వాటిని పూర్తి చేయాలనీ కోరారు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిస్కారం చేసి నూతన భవనాలు ను ఏర్పాటు చేయాలనీ రాష్ట్రము లో కాలిగా వున్నా కామటి, వార్డెన్, కుక్, వాచ్మెన్, పోస్ట్ లను భర్తీ చేసి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ మెస్ బిల్లులను పెంచాలని, పెండింగ్ లో వున్నా కాస్మోటిక్, మెస్ బిల్లులను విడుదల చేయాలన్నారు.సుధీర్ ప్రాంతాల నుంచి మండలాలకు, పట్టణాలకు వచ్చి చదువుకుంటున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మద్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజ్ లను ఏర్పాటు.చేయాలన్నారు..యూనివర్సిటీ లో విద్యార్థులకు నాసిరకం భోజనము పెడుతూ మెస్ బిల్లులు పేరుతో నెలకు ప్రతి విద్యార్థి దగ్గర నుంచి 3000 రూపాయిలు పైగా వసూలు చేయడం బాధాకరం అని, యూనివర్సిటీ లో చదివే విద్యార్థులందరు వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చి చదువుకునే వారు కాబట్టి రాష్ట్ర లో వున్నా అన్ని యూనివర్సిటీ లో ఉచిత భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు.ఎన్నికల సమయం లో దేశ ప్రధాని మోదీ గారు నిరుద్యోగ యువకులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పు ఒక ఉద్యోగం కూడా భర్తీ చేయకపోవడం చాలా బాధాకరమని, రోజు రోజుకి దేశంలో అత్యాచారాలు పెరిగిపోతున్న హోమినిస్టర్ అమిత్ షా స్పందించక పోవడం సిగ్గుచేటని, భేటీ బచావో, భేటీ పడావో అనే పథకాలు ఏమైయ్యాయని ఏదేవా చేసారు. రాష్ట్రంలో ఖాళీగా వున్న అధ్యాపక, పోలీస్, గ్రూప్ 1, గగ్రూప్ 2 ఉద్యోగాలను భర్తీ చేయాలనీ మెగా డిఎసి నిర్వహిస్తామని చేపి మళ్ళీ వాయిదా వేయడం నిరుద్యోగులను మోసం చేయడమన్నారు. రాష్ట్రములో వున్నా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27నుంచి 30 వరకు విజయనగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల్లో తీర్మానం చేసి పోరాటానికి సిద్ధం కావాలని పుత్తూరు నుంచి ఈ మహాసభలకు వేలాది మంది విద్యార్థులు తరలి వచ్చి జైప్రదం చేయాలనీ కోరారు.. ఏఐఎస్ఎఫ్ నాయకులు బాలాజీ ,తేజ, గేల్స్ కన్వీనర్ అనూష వెన్నెల చందన సౌజన్య తదితరులు పాల్గొనడం జరిగింది.

పంటకు బీమా నమోదు చేసుకోవాలి: ఏవో

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ కొనసాగిస్తున్న రైతులకు పంటలకు బీమా, ఈ పంట చేసుకోవాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసిందని మండల వ్యవసాయ శాఖ అధికారి భారతి రైతులకు తెలిపారు. మండలంలోని రైతు సేవా కేంద్రాలలో బుధవారం రైతులకు పంట లపై బీమా ఈ క్రాప్ చేసుకోవాలని అవగాహన కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఏవో భారతి మాట్లాడుతూ అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంతో పంటలకు బీమా పరిహారాన్ని అందుకోవాలంటే రైతులు తప్పనిసరిగా బీమా ప్రీమియం చెల్లించాలని ఏపీ వ్యవసాయ శాఖ ప్రకటించిందన్నారు. ప్రకృతి విపత్తులు, అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులతో పంటలు నష్టపోయినపుడు పరిహారం అందుకో వాలంటే ఈ పంట నమోదు చేసుకోవాలి బీమా ప్రీమియం రైతులే చెల్లించాల్సి ఉంటుందని వ్యవసాయ శాఖ స్పష్టం చేసిందన్నారు. పంటల బీమా విధానాన్ని ప్రస్తుతం అమలు చేస్తున్నామని వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. ఇందులో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు సవరించిన వాతావరణ ఆధారిత బీమా పథకాలపై రైతుల్లో అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు. రైతులు అందరూ తప్పక ఈ పంట చేయించుకోవాలి, పంట బీమా తప్పక మీ సేవలో చేయించుకోవాలి, క్రాప్ లోన్ తీసుకున్న రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం బ్యాంకు వారే రైతు అకౌంట్ నుంచి జమ చేసుకుంటారు. క్రాప్ లోన్ లేని రైతులు మీ సేవలో క్రాప్ ఇన్సూరెన్స్ మొత్తం ప్రీమియం కట్టాలి. ఒక్క ఎకరా వరి పంటకు సుమారు 630 రూ ఆఖరి తేదీ డిసెంబర్ 31 వ తేదీకి వేరుశనగ పంట ఒక్క ఎకరాకు సుమారు 450 రూ డిసెంబర్ 15 తేదీ లోపల రైతులు చెల్లించాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆకాశ దీపం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా 20వ రోజు బుధవారం సాయంత్రం శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని ఆకాశ దీప కార్యక్రమాన్ని దేవస్థానం పురోహితులు అర్ధగిరి స్వామి విశేష పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈఓ లోకేష్ రెడ్డి, ఏఈఓ హేమమాలిని, ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో యుదాన్ కార్యక్రమం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల లో యుదాన్ కో కరిక్యులర్ యాక్టివిటిలో భాగంగా బుధవారం కమ్యూనిటీ హెల్పర్స్ అనే ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. విద్యార్థులు రకరకాల సమాజ సేవకుల వేషధారణలో వచ్చి అందరినీ కనువిందు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ ఏ.రూపాదేవి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే వివిధ వృత్తుల పట్ల, వారు సమాజానికి అందించే సేవ పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏజిఎం సురేష్ మాట్లాడుతూ శ్రీచైతన్య పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థులకు వివిధ రకాల యాక్టివిటీల ద్వారా చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి వాసంతి, ఉపాధ్యాయులు తనూశ్రీ, శైలజ, లీలమ్మ, అనూష పాల్గొన్నారు.

పొన్న యుగంధర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : నేడు కార్పొరేషన్ మెంబర్ గా ఎంపిక కాబడిన చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు జనసేనా పార్టీ ఇన్చార్జి డా.పొన్న యుగంధర్ నీ సూళ్లూరుపేట మండలం జనసేన పార్టీ నాయకులు వల్లూరు రాజ పుష్ప గుచ్చం ఇచ్చి శ్యాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తమ నాయకులు పవన్ కళ్యాణ్ తను నమ్ముకున్న కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఇంటర్వ్యూ

విశాలాంధ్ర – కార్వేటినగరం : కార్వేటినగరం ఆర్‌కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ఆఫీస్ అసిస్టెంట్ షిఫ్ ఓఏ కోర్సులు గెస్ట్ లెక్చరర్ ఎంకామ్ లో 55 శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు నేరుగా ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈనెల 25వ తేదీన ఇంటర్వ్యూకు హాజరు కావచ్చునని కళాశాల ప్రిన్సిపాల్ పి స్వరూప తెలియజేశారు.

చిరు వ్యాపారులు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు మునిసిపాలిటీ కార్యాలయము నందు డిజిటల్ ఫైనాన్స్ ఫోన్ పే, గూగుల్‌పే, పేటీఎం, క్యూఆర్ కోడ్ వంటి వాటిపై వీధి వ్యాపారులకు అవగాహన కలగజేయాలని గూడూరు మునిసిపల్ కమీషనర్ అన్నవరపు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్వానిది బీ, స్వాభిమాన్ బీ, గురించి వివరిస్తూ పిఎం స్వనిది పథకం క్రింద మొదటి విడతలో కేవలం పది వేల రూపాయలు మాత్రమే లోన్ వస్తుందని ఎవరూ లోన్ తీసుకోకుండా ఉండవద్దని తరువాత 20, 50 వేల రూపాయలు ఇలా విడతలు వారీగా తిరిగి చెల్లించిన తరువాత లోన్ మొత్తం పెరుగుతుంది అని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఏపీజీ డిస్ట్రిక్ట్‌కో ఆర్డినేటర్ గురుస్వామీ మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశం పెట్టిన జనధన్ యోజన, పి.ఏం సురక్ష భీమా యోజన, పిఎం జీవన్ జ్యోతి భీమా యోజన వంటి స్కీమ్‌లలో ప్రతి ఒక్కరూ చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ పెంచలయ్య, చందన పాల్గొన్నారు.

మురికి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర – చంద్రగిరి: ఎన్నో ఏళ్ళుగా రాయలపురం పంచాయతీ వెంకటంపేట ప్రజలను పట్టి పీడిస్తున్న మురికి నీటి సమస్యకు ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో శాశ్వత పరిష్కారం లభించింది. ఈ నేపథ్యంలో బుధవారం అధికారులు వెంకటంపేట, రాయలపురం గ్రామాలను పరిశీలించి వెంకటంపేట, రాయలపురం గ్రామాల మురికినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేశారు. దళిత గ్రామాలైన వెంకటంపేట, రాయలపురం గ్రామాలను జాతీయ రహదారి, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, రెవెన్యూ అధికారులతో కలసి చంద్రగిరి అభివృద్ధి కమిటీ సభ్యులు పరిశీలించారు. తొందరలో వెంకటంపేట, రాయలపురం గ్రామాల మురికినీటి సమస్య కు వీరు శాశ్వత పరిష్కారం చూపనున్నారు. అధికారులు, చంద్రగిరి అభివృద్ధి కమిటీ సభ్యులు జెడ్పీటీసీ మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, రాజులు గారి వినోద్ రెడ్డి, గోపి, ఎల్లప్పరెడ్డిలు పాల్గొన్నారు.

పాత నేరస్తులను బైండోవర్ చేసిన ఎక్సైజ్ అధికారులు

విశాలాంధ్ర– పుంగనూరు: పట్టణంలోని భగత్ సింగ్ కాలనీకి చెందిన గంజాయి పాత నేరస్తులైన ప్రభాకర్ లక్ష్మీదేవి రవణమ్మ మాధవి కొండయ్యను ఎక్సైజ్ సిఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున తాసిల్దార్ రాము ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి మూలాలను అరికెట్టి గంజాయి రహిత రాష్ట్రంగా చేయడం కొరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ బైండోవర్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పెద్దపంజాణి మండలంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించగా చిన్నపల్లి బస్సు సెంటర్ వద్ద అక్రమంగా నిలవన్న మద్యం బాటిల్లను గుర్తించి దాని సంబంధించిన సత్రం గ్రామానికి చెందిన మహమ్మద్ షఫీ అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. ఈ దాడులలో సబ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సుబ్రమణ్యం గౌడ్ నాగరాజా పాల్గొన్నారు.

కార్యకర్తల శ్రేయస్సే వైసిపి లక్ష్యం: కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర – నాయుడుపేట: ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం బుధవారం నెల్లూరు నగరం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ కార్యకర్తల శ్రేయస్సు పార్టీకి ప్రథమ లక్ష్యమని అన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ముఖ్యఅతిథిగా నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశమందు నాయకులు కార్యకర్తలకు భరోసాగా నిలవాలని నిశ్చయించారు.కూటమి నేతలు తాము శాశ్వతంగా అధికారంలో ఉంటామన్న భ్రమతో,అరాచకాలకు పాల్పడుతున్నారని నాయకులు తెలిపారు.కొత్త మద్యం పాలసీ అంటూ గ్రామగ్రామాన బెల్ట్ షాపులు మయం చేశారని ఆరోపించారు. కూటమి నేతల ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజా విప్లవం ద్వారా ముగింపు పలకరాలని కోరారు. ఈసమావేశంలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి,ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరీగ మురళీధర్, నెల్లూరు జిల్లాపరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ,మాజీ ఎమ్మెల్యేలు మానుగంటి మహీధర్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి,పి అనిల్ కుమార్ యాదవ్,నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర వైసీపీ మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ ఖలీల్ అహ్మద్,ఎన్డీసీసీబి మాజీ చైర్మన్ పాల్గొన్నారు.

చల్లాబాబును కలిసిన గిరిజన టిడిపి నాయకులు

విశాలాంధ్ర – పుంగనూరు: మండలంలోని పాలెంపల్లి పంచాయతీకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కృష్ణ నాయక్ కు ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ కో-ఆపరేటివ్ డైరెక్టర్గా పదవి ఇవ్వడంతో ఆయన తన కుటుంబ సభ్యుల తో పాటు గిరిజనులతో కలిసి బుధవారం రోజున టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ పార్టీలో నేను పడిన కష్టాన్ని గుర్తించి రాష్ట్ర పదవిని ఇచ్చిన పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు అలాగే యువ నాయకులు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు ముఖ్యంగా ఈ పదవి రావడానికి టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఎంతో కృషి చేసి నాకు ఈ అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయనకు జీవిత కాలం రుణపడి ఉంటానని తెలియజేశారు. గిరిజనుల సంక్షేమం కోసం తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని హామీ ఇస్తున్నానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగ డానికి తన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు ఈ పదవి ద్వారా ఎంతో కష్టపడి పనిచేసి పార్టీకి గానీ ప్రభుత్వానికి గాని మంచి పేరు తేవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ నాయక్ శ్రీనివాస్ నాయక్ బాబు నాయక్ పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల ఫీజు 26 వరకు పొడిగింపు

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : పదవ తరగతి 2024-25 విద్య సంవత్సరంలో రెగ్యులర్,ఒన్స్ ఫెయిల్ అయిన విద్యార్థుల సామూహిక పరీక్ష ఫీజులు చెల్లించటానికి ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ నవంబర్ 26వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ప్రధానోపాధ్యాయులకు గడువు పెంచినట్లు ప్రభుత్వ పరీక్షల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గురుస్వామి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అదే రోజు విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు.50 రూపాయల అపరాధ రుసుముతో 27 నుంచి డిసెంబర్ 2 వరకు,200 రూపాయల అపరాధంతో డిసెంబర్ 3 వ తేది నుంచి 9 వ తేదీ వరకు,500 రూపాయల అపరాధ రుసుముతో డిసెంబర్ 10వ తేదీ నుంచి 16 వరకు గడువు పొడిగించినట్లు వివరించారు.ఒక వేళ అపరాధ రుసుముతో చెల్లిస్తే,ఆ తేదీలలోనే విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో సమర్పించాలన్నారు.ఈ విషయాలను అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు ,మున్సిపాలిటీ, కస్తూరిబావిద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు పాటించాలని తెలిపారు.

పిల్లల హక్కుల పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర–పుత్తూరు : పిల్లల హక్కుల వారోత్సవాలు సందర్భంగా వరకు పుత్తూరు మండలంలో నిర్వహించారు. పుత్తూరు మండలం లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో బాలల దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టు స్థాయిలో వడమాల పేట మండలంలోని అంగన్వాడి కార్యకర్తలకు పుత్తూరు పోలీసు వారి సహకారంతో బాల్య వివాహాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎస్ఐ పొన్నుస్వామి హాజరయ్యి అవగాహన కల్పించారు. తిరుపతి వన్ స్టాప్ సెంటరు నుండి రోజా రమణి చైల్డ్ హెల్ప్ లైన్1098 ఉమెన్ హెల్ప్ లైన్181 గురించి అవగాహన కల్పించారు.ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ మరియు బిసి వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు సంధ్య సూపర్వైజర్ అవగాహన కల్పించారు మెయిన్ స్కూల్ గెట్ పుత్తూరు పాఠశాలల్లో విద్యార్థులకు పిల్లల హక్కుల పైన మరియు బాల్య వివాహాలను నిరోధించాల్సిన అవశ్యకత గురించి సమాజం పట్ల అవగాహన తెచ్చుకోవాల్సిన అవసరం గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు బి గీతాంజలి మరియు సంధ్య అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది అంగన్వాడీ టీచర్లు సరోజ , సుగుణ, కవిత, ఈశ్వరి మరియు మహిళా సంరక్షణ కార్యదర్శి శ్రీమతి రాధ తదితరులు పాల్గొన్నారు

బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిచ్చిన వెంకన్న

విశాలాంధ్ర – చంద్రగిరి: పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సీతా లక్ష్మణ సమేత శ్రీ రాములు వారు మరియు హనుమంతులు వారు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని మంగళ హారతులు ఇచ్చి కళ్యాణ వెంకన్న కృపకు పాత్రులయ్యారు. ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యమ్. గోపీనాథ్, టెంపుల్ ఇనస్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్జితం ఇన్పెక్టర్ అనంబట్టు ధన శేఖర్, కాలురు చెంగయ్య అర్చకులు నారాయణం శేషాచార్యులు స్వామి, రవి చంద్రన్ స్వామీ అధ్యాపక , డాక్టర్ ఉదయ్ తేజ స్వామీ పరిచారిక, ఘనాపాటి తిరువెంగడం స్వామీ పరిచారిక,సెక్యూరిటీ సిబ్బంది మంకు చిరంజీవి జమేధార్ భక్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

- నిరు పేదలకు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి
- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: అర్హులైన నిరుపేదలకు రాజకీయాలకు అతీతంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని నగరి నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నగరి 8, 3, 4 వార్డు గ్రామ సచివాలయాల అధికారులకు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో అర్హత గల ప్రతి నిరుపేదలకు ఇండ్ల స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు వి.వేలన్ షబ్బీర్ భాషా, ఎన్.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నగిరి పట్టణంలోని 8, 3, 4 వార్డు గ్రామ సచివాలయం కార్యాలయాల ముందు నిరసన తెలిపి అధికారులకు అర్జీలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం కూటమి ప్రభుత్వం జిల్లావ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి నిరుపేదలకు రాజకీయాలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ధరలు పెరిగినందున ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసే నగదుపై 5 లక్షలు పెంచి గృహ నిర్మాణం చేపట్టాలని, అలాగే సిమెంటు, ఇసుక, ఇనుము, కంకర ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేయాలని నిర్మాణం చేపట్టిన కాలనీలో సిసి రోడ్లు, విద్యుత్తు, త్రాగునీరు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఇదివరకే ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణం పూర్తికాని లబ్ధిదారులకు పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేలన్, షబ్బీర్ భాష విజయకుమార్‌తో పాటు వార్డులోని గ్రామస్తులు శ్రీనివాసులు, స్టాలిన్, భువనేశ్వరి, శివగామి, ముంతాజ్, షబీరా, షమీం, లక్ష్మి, పరిమళ, యోగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో 'అన్నప్రసాదం' విరాళానికి కియోస్క్ మిషన్లు

ప్రారంభించిన టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: టీటీడీ నిర్వహిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు విరాళం ఇచ్చేందుకు తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో (కియోస్క్) మిషన్ ను టీటీడీ ఏర్పాటు చేసింది. ఈ మిషన్‌ను టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి బుధవారం ప్రారంభించారు. ఈ మిషన్ ను కెనరా బ్యాంకు టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మిషన్ల ద్వారా భక్తులు ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు సులభతరంగా విరాళం అందివచ్చు. రూ.1 నుండి రూ.99,999 వరకు తమకు తోచిన మొత్తాన్ని భక్తులు కియోస్క్ మిషన్ లోని క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి యూపీఐ ద్వారా విరాళం ఇవ్వవచ్చు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో మీడియాతో మాట్లాడుతూ టీటీడీని పూర్తిగా డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా ఈ మిషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కియోస్క్ మిషన్లను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, కెనరా బ్యాంకు డీజీఎం రవీంద్ర అగర్వాల్, ఏజీఎం నాగరాజు రావు, తిరుమల బ్రాంచ్ మేనేజర్ రాఘవన్ తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా చేసి సగం స్థానాలు గెలవండి.. చూద్దాం..!

- మాజీ సీఎం జగన్ కు బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ లేఖ
- వైసీపీ సభ్యులు ఎమ్మెల్యేలుగా అనర్హులు, రాజీనామా చేయాలని డిమాండ్
- కనీసం 5 స్థానాలు గెలిచినా ప్రజలు ఆమోదించినట్టేనని సవాల్

విశాలాంధ్ర-పుంగనూరు: శాసనసభ సమావేశాలకు హాజరై ప్రజల తరపున పోరాడి, ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన వైసీపీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని, వారు ఎమ్మెల్యేలుగా కొనసాగేందుకు అనర్హులని 'బీసీ యువజన పార్టీ' అధినేత రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. ముందు రాజీనామా చేసి, కనీసం సగం మంది గెలిచినా మీ డిమాండ్ కు ప్రజల మద్దతు ఉన్నట్టేనని సవాల్ చేశారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, రామచంద్ర యాదవ్ కీలక అంశాలతో రాసిన లేఖ ఇదే.. మాజీ ముఖ్యమంత్రి.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి.. విషయం: మీరు డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష హోదా.., మీరు, మీ పార్టీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయుట గురించి..! అయ్యా.. నమస్కారం! ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని పార్టీలకు, నాయకులకు మీ ద్వారా ఓ గొప్ప కనువిప్పు కలిగింది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని విర్రవీగి.., అధికార మదంతో వ్యవహరించి.., అవినీతితో సహా అధికార దుర్వినియోగానికి పాల్పడితే ప్రజలు ఎంతగా తిరస్కరిస్తారో.. ఎంత అధఃపాతాళానికి తొక్కేస్తారో మీ ద్వారానే నిరూపితమైంది..! 151 సీట్లతో గెలిచి నియంత పాలన సాగించి ఆంధ్ర ప్రదేశ్ లో మరో విధానాన్ని ప్రవేశపెట్టి దారుణంగా ప్రజలచేత ఛీత్కరించబడ్డారు. అయినా మీ ఆలోచనల్లో పరిణితి రాలేదు..! మీరు శాసనసభ్యులుగా అనర్హులు! మీ పార్టీకి 11 సీట్లు ఇవ్వడం అనేది ప్రజాతీర్పు. దీన్ని గౌరవించి శాసనసభకు హాజరై ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాల్సిన మీరు.. ప్రజల తరపున పోరాటం చేయాల్సిన మీరు "ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తాను అనే కుంటిసాకుతో.. దాని కోసం వెంపర్లాడుతుంటే ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు నవ్వుకుంటున్నారు. మీకు ఈ ఐదేళ్లు ప్రతిపక్ష హోదా ఎలాగూ రాదూ.., మీరు కూడా అసెంబ్లీకి వెళ్లే ఉద్దేశంతో లేరు, కాబట్టి మీరు, మీ పార్టీ ఎమ్మెల్యేలు 11 మంది నైతికంగా ఎమ్మెల్యే పదవులకు అనర్హులు. కాబట్టి వెంటనే మీ అందరూ మీ పదవులకు రాజీనామా చేయాలనీ "భారత చైతన్య యువజన పార్టీ" డిమాండ్ చేస్తుంది.. మీ పార్టీకి ఈ రాష్ట్రంలో ఇంకా మనుగడ ఉంటుందని మీరు భావిస్తే వెంటనే రాజీనామా చేసి మళ్ళీ ప్రజాతీర్పు కోరండి. మీకున్న ఈ 11 సీట్లలో సగం సీట్లు గెలుచుకున్నా (అంటే కనీసం 5 సీట్లు గెలుచుకున్నా) మీకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని మా బీసీ వై పార్టీ కూడా మీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. మీ పోరాటానికి మద్దతిస్తుంది. కాబట్టి మీరు, మీ పార్టీ శాసనసభ్యులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

చెత్త నిర్వహణ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించండి

కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్తను నిర్వహణ కోసం తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తూకివాకం వద్ద ఉన్న తడి, పొడి చెత్త నిర్వహణ, హోటల్స్ వేస్ట్ తో గ్యాస్ తయారీ కేంద్రం, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ కేంద్రాల నిర్వహణపై బుధవారం సంబంధిత అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి వద్ద నుండి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. తద్వారా చెత్త నిర్వహణ సులభతరం అవుతుందని అన్నారు. తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన ప్లాంట్లను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. అన్ని ప్లాంట్లు 100 శాతం నిర్వహణలో ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ముఖ్యంగా నగరంలో భవన నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించి నిర్వహణ చేయాలని అన్నారు. భవన నిర్మాణ వ్యర్థాల ప్లాంట్ లో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి శుద్ధి కేంద్రం నీటి సాంద్రతను తిరుపతి ఐఐటి వారితో పరీక్షలు చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.సి.పి. మహాపాత్ర, డి.ఈలు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు అన్నారు.

'ప్రకృతి' సంస్థ వైభవం రియల్ ఎస్టేట్ బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగరంలో సరికొత్త అధ్యాయనానికి తెరతీసిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'ప్రకృతి' కాలుష్యానికి దూరంగా, ప్రకృతికి చాలా దగ్గరగా తిరుపతి నగర శివారులో గాజులమండ్యం వద్ద ప్రకృతి సంస్థ చేపట్టిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకు సంబంధించిన "వైభవం" బ్రోచర్‌ను ప్రకృతి ఎండీ పీఎల్ కుమార్ గాజులమండ్యంలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ హెడ్ శ్రీనివాస్, బిఎంఆర్ గ్రూప్ ఆడిటర్ మధు, తిరుపతి ఎయిర్ పోర్ట్ అడ్వజర్ కమిటీ సభ్యులు పస్నీరుకాల్వ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- కడా పీడీ వికాస్ మర్మత్

విశాలాంధ్ర-రామకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన పంచాయతీకే మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మండల పరిధిలోని పరజలకు అధికారులే పంచాయతీ పరిధిలోకి వచ్చి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి ఈ వేదిక ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఇందులో భాగంగానే బందార్లపల్లి పంచాయతీ లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టినట్టు కుప్పం నియోజకవర్గ కడా పీడీ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ వేదికలో సమస్యలు పరిష్కారం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగే సాంప్రదాయానికి స్వస్తి చెప్పి అధికారులే ప్రజల వద్దకు వచ్చేవిధంగా నూతన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు తాము ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రానున్న ఐదేళ్లలో సమస్యలు లేని గ్రామాలుగా మార్చాలన్న ఉద్దేశంతో అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల నుండి ఆ శాఖలకు చెందిన అధికారులు వినతి పత్రాలను స్వీకరించడ జరిగిందని ఇందులో రెవిన్యూ, హౌసింగ్ ఎంపీడీవో, మెడికల్ తదితర సమస్యల పైన 407 అర్జీలను అధికారులకు అందించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎంఎల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, పార్టీ బోర్డు సభ్యులు శాంతారామ్, ఆర్డీవో శ్రీనివాసరాజు, కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, మండల తహసీల్దార్ బాబు, ఎంపీడీవో లక్ష్మీ కాంత్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంజనేయ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, సీతాపతి, చలపతి, చిన్న కృష్ణ, మహమ్మద్ రఫీ, విజయ్ కుమార్ రెడ్డి, రామకృష్ణప్ప, ఆదిల్ బాషా, బాలు, మంజునాథ్, ఆనందప్ప తదితరులు పాల్గొన్నారు.